సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 11, జనవరి 2025 పేజీలు - 8



### హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా

# బైపాస్‌రోడ్డు ఏర్పాటుకు మంత్రి ఉత్తమ్ శ్రీకారం

## – బైపాస్ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: జడ్చర్ల నుండి కోదాడ వరకు జాతీయ రహదారి విస్తరించిన నేపథ్యంలో హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో పెరిగిన ట్రాఫిక్ రద్దీని నియంత్రించడంతో పాటు ప్రమాదాల నివారణకు బైపాస్‌రోడ్డు ఏర్పాటు సరైన మార్గమని భావించిన రాష్ట్ర నీటిపారుదల, పౌరసర ఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా బైపాస్‌రోడ్డు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. గురువారం రాత్రి హైదరాబాద్‌లోని జలవిహార్‌లో జాతీయ రహదారుల విభాగానికి చెందిన రోడ్లు భవనాలశాఖ అధికారి శ్రీధర్‌తో పాటు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి బైపాస్‌రోడ్డు తగిన రీతిలో ఉండేలా ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. జాతీయ రహదారుల, రోడ్లు, భవనాల శాఖ అధికారులు పలు రకాలుగా రూపొందించిన బైపాస్ రోడ్డు నమూనాలను మంత్రి ఉత్తమ్


మిగతా 2లో

# నూతన సెటిల్ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి నియోజకవర్గంలోని ప్రజల నిత్య సమస్యలను తెలుసుకుంటూ, సంబంధిత అధికారులతో మాట్లాడి అటువంటి సమస్యలను పరిష్కరించుకుంటూ పోతున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గత నెలలో భువనగిరి బస్టాండ్ సందర్శించి ప్రయాణీకులతో, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. హైదరాబాద్ నుండి వచ్చే బస్సులు భువనగిరి బస్టాండ్ లోపలికి రాకపోవటంతో ప్రయాణీకులకు ఇబ్బంది జరుగుతుందని తెలియజేసారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గారితో, ఆర్టిసి అధికారులతో మాట్లాడి 6 నూతన సెటిల్ బస్సు సర్వీసులు నడపాలని కోరగా అందుకు మంత్రి అధికారులు స్పందించడంతో, శుక్రవారం మంత్రి ఇచ్చిన హామీ మేరకు ఆరు నూతన సెటిల్ బస్సులను భువనగిరి నుండి నడిచే విధంగా

మిగతా 3లో







# స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

## పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జడ్చర్ల ఎమ్మెల్యేఅనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి లో లక్ష్మీ సమేత నారసింహుడు భక్తులకు ఉత్తర ద్వార దర్శనమిచ్చాడు. సరిగ్గా ఉదయం 5.30 నిమిషాలకు ఉత్తర ద్వారం గుండా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. యాదాద్రిలో 2గంటల పైగా ఉత్తర ద్వార నరసింహుడు దర్శనమిచ్చాడు. అలాగే పాతగుట్టలో సైతం 2 గంటలకు పైగా వైకుంఠ ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చాడు. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం కాక ముందు ఉత్తర ద్వారం లేకపోవడంతో తూర్పు గుండా స్వామి వారు దర్శనమిచ్చేది. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా నలుదిక్కుల గోపురాలు నిర్మించడంతో ఆలయ చరిత్రలో 3వసారి స్వామి వారు ఉత్తర ద్వారగుండా దర్శనమిచ్చారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున స్వామివారు వైకుంఠ ద్వారదర్శనం ఇస్తుండటంతో స్థానికులతో పాటు, భక్తులు అధికముగా తరలివచ్చారు. స్వామి వారు వైకుంఠ ద్వారం ద్వారా దర్శనమిస్తుండటంతో భక్తుల నారసింహ నామస్మరణతో ఆలయ తిరువీధులు మార్మోగుతున్నాయి. అదేవిధంగా తమ కుటుంబ సభ్యులతో కలసి యాదాద్రిలో త్తర ద్వార దర్శనంలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఈవో భాస్కర్ రావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహామూర్తి డిఇఓ భాస్కర్, ఏఈఓ రఘు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పచ్చల కట్ట సోమేశ్వరాలయం

# నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

## - పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం - చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కొల్లూరి రాజు

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని అతి ప్రాచీన స్వయంభు పచ్చల కట్ట సోమేశ్వర ఆలయం పాలకమండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాదాయ శాఖ డివిజన్ ఇన్స్‌పెక్టర్ మేకల లక్ష్మి నూతన పాలకమండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం చైర్మన్‌గా కొల్లూరి రాజు చేత ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.

మిగతా 3లో

సూర్య



# ఎల్లమ్మ దేవాలయం నూతన చైర్మన్‌గా చీదేటి వెంకట్‌రెడ్డి



కనగల్, మేజర్‌న్యూస్ : దర్వేశీపురం స్టేజీ వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నూతన చైర్మన్‌గా మంచినీళ్ళబావి గ్రామానికి చెందిన చీదేటి వెంకట్‌రెడ్డి ,పాలక మండలి సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసారు.అంతక ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రకార మండపంలో చైర్మన్ పాలక మండలి సభ్యులచే ఏసీ భాస్కర్ ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నూతన పాలకమండలి సభ్యులు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో జయరామయ్య, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సుమతి,మున్సిపల్ వైస్‌చైర్మన్ అంబగోని రమేష్,నల్లగొండ పట్టణ అద్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ నర్సింగు శ్రీనివాస్‌గౌడ్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి,మాజీ మర్కెట్ చైర్మన్ బిక్షం యాదవ్,మాజీ చైర్మన్‌లు దేప కరుణాకర్‌రెడ్డి, కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి,ముత్తయ్య,పాలకూరి గణేష్, నాయకులు గోలి జగాల్‌రెడ్డి, నర్సిరెడ్డి,సైదులు,శేఖర్,భూపాల్‌రెడ్డి, నాగరాజు, శివారెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో జన్మదిన వేడుకలు



హుజూర్‌నగ ర్‌రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీమేషన్ కమిటీ చైర్‌పర్సన్ నలమాద పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వైస్ ప్రెసిడెంట్ కోలపూడి యోహాన్ చిన్న కుమారుడు కోలపూడి యశ్వంత్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి యశ్వంత్‌తో కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కోలపూడి జ్యోతియోహాన్, కోలపూడి మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

పాలకవీడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బొత్తల పాలెం గ్రామంలో మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి సహకారంతో మంజూరైన ఎంపీ లాండ్స్, డిఎంఎఫ్‌టి, ఎన్‌ఆర్ జిఎస్ నిధుల నుండి రూ.6 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.వి సుబ్బారావు, మాజీ ఎంపిపి భూక్యా గోపాల్‌నాయక్, జిల్లా నాయకులు మోతీలాల్‌నాయక్‌లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి పిన్నెల్లి ఉపేందర్‌రావు,పంచాయతీ కార్యదర్శి బాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అత్తి రాంబాబు,మండల నాయకులు అందె రాజు, పిఏసిఎస్ డైరక్టర్ కీత శ్రీనివాస్,వీరబాబు, నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ అంది శేషగిరి,సూరోజు మధుసూధ నాచారి,అందె కన కయ్య,నరేష్, కోదండరామయ్య పాల్గొన్నారు.



# బెల్లం విక్రయాల పై ఎక్సైజ్‌శాఖ ఆంక్షలు పెట్టడం తగదు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: బెల్లం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ ఆంక్షలు పెట్టడం తగదని సిపిఐ జిల్లబ్రూ కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వస్తున్నందున పిండివంటల్లో బెల్లం వాడతారని, అమ్మకాల పై ఆంక్షలు పెట్టడం వలన వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కిరాణ షాపులపై ఎక్సైజ్ సిబ్బంది దాడులు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్,షేక్ జానీ పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాభివృద్ధి



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిమల్కాపురం గ్రామంలో ఎమ్ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ.5లక్షలతో చేపట్టిన సిసిరోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామంలో చేపట్టబోయే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజలందరూ సహకరించాలన్నారు.కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ గోపి, కార్యదర్శి అనిత, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నాగార్జునరెడ్డి,మాజీ సర్పంచ్ మల్లెల నాగిరెడ్డి, సీనియర్ నాయకులు బాలిరెడ్డి,ఉప సర్పంచ్ మంద ప్రసాద్,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధనోపాధ్యాయుల సంఘం 2025 సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం రాజాపేటరాజాపేట మండల విద్య వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ చందా రమేష్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల మండల కన్వీనర్ ఎం.శశి కుమార్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్, జిల్ల ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, వసంత, కిరణ్మయి, కోటిరెడ్డి, విజయలక్ష్మి, శ్రీనివాసులు, శోభ, జయంత తదితరులు పాల్గొన్నారు.



# యువకులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

## గట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : యువకులు క్రీడా నైపుణ్యానాన్ని పెంపొందించుకోవాలని గట్టుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ యువకులకు సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం గట్టుప్పల్ ప్రీమియర్ లీగ్‌ను గట్టుప్పల్ మండలంలో తహసిల్దార్ రాములుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన యువకులకు రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయంను ఆందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులకు క్రీడలు మానసిక శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తున్న రావుల రమేష్ తహసీల్దార్‌ను యువకులు ఘనంగా శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్ యాదగిరి రెడ్డి, శ్రీరాములు, నూరు మమ్మద్, నగేష్, నవీన్, వెంకటేష్ గౌడ్, అజయ్, శివ, అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్‌రోడ్డు ఏర్పాటుకు మంత్రి ఉత్తమ్ శ్రీకారం

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలించారు. బైపాస్ రహదారి ఏర్పాటుతో మొత్తం నియోజకవర్గ కేంద్రానికి ప్రయోజనం కలగడంతో పాటు దూర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలు నేరుగా కోదాడ, ఖమ్మం, విజయవాడలకు నేరుగా వెళ్లేందుకు వెసులుబాటు ఉంటుంది. నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాలకు చెందిన ప్రజలు హుజూర్‌నగర్‌తో నిమిత్తం లేకుండా నేరుగా కోదాడ ఆపై ప్రాంతాలకు వెళ్లేందుకు వెసూలుబాటు కలుగుతుంది.రాయనిగూడెం వద్ద మొదలయ్యే ఈ బైపాస్‌రోడ్డు నేరుగా మాధవ రాయనిగూడెం వద్ద హుజూర్‌నగర్-కోదాడ రహదారి మార్గం మధ్యలో ఉన్న ఎస్సెస్పీ కాల్వ వద్ద కలుస్తుంది. సమీక్షా సమావేశంలో తన్నీరు మల్లిఖార్జున్, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కోతి సంపత్‌రెడ్డి, సైదులు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సెలవులలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ఐ ఇరుగు రవి



మునుగోడు, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ సెలవులలో బయటి ప్రదేశాలకు బంధువులు ఇంటికి వెళ్తున్న మునుగోడు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఇరుగు రవి సూచించారు. శుక్రవారం ఆయన ప్రతినిధితో మాట్లాడుతూ సంక్రాంతి పండగకు ఊరికి వెళ్ళే ప్రజలకు దొంగతనాల నివారణ గురించి పలు ముఖ్య సూచనలు చేశారు. ఊరికి వెళ్ళే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు మరియు బంగారం ఆభరణాలు పెట్టవద్దని కోరారు. వాటిని బ్యాంకులలో లేదా లాకర్లో లేదా భద్రంగా ఉన్న చోట దాచుకోవడం ఉత్తమం అని తెలిపారు. బీరువా తాళం చెవులు బీరువా పైన కానీ, బీరువాలోని బట్టల క్రింద, ఇంట్లో పెట్టి వెళ్లవద్దన్నారు. వాహనాలను ఇంటి వద్దనే పార్క్ చేసి తాళం చెవులు వెంట తీసుకుని వెళ్తే మంచిదన్నారు. ఇంటి ముందు తలుపులకు సెంటర్ లాక్ వేసి బయట గొళ్ళెం పెట్టవద్దని పేర్కొన్నారు. ఇళ్లకు నాసిరకం తాళాలు వాడకుండా, తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలన్నారు. బయటకు వెళ్ళేపుడు ఇంట్లో, బయట లైట్ వేసి ఉంచలాన్నారు. ఊరికి వెళ్ళేటప్పుడు నమ్మకమైన వారికి అలాగే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వలన్నారు. వీలైతే కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉన్నదని, భద్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఇంటికి సీసీ కెమెరాలు సొంతంగా ఏర్పాటు చేసుకుని పోలీస్‌లకు సహకరించాలని కోరారు.

# శ్రీనయ్య కటుంబాన్ని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



డిండి, మేజర్‌న్యూస్ ; మండల పరదిలోని చేర్కుపల్లి గ్రామానికి చేందిన గ్రామ మాజి ఉపసర్పంచ్ చల్లమాల శ్రీనయ్య శుక్రవారం మృతి చేందిన విషయం తేల్సుకున్న దేవరకొండ ఎమ్మేల్యే నేనావత్ బాలునాయక్ గ్రామానికి శ్రీనయ్య మృతదేహానికి నివాళులర్పించి తన ప్రగాడ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. వారి కుటంబ సభ్యులను పరామార్శించారు. వారి వెంట పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, దేవరకొండ మార్కేట్ కమిటి మాజి చేర్మేన్ ముక్కమాల వెంకటయ్య, డిండి మండల బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్ రావు, కాంగ్రేస్ పార్టి నాయకులు టి. నాగార్జున్ రెడ్డి, సమిత్ రెడ్డి, యూత్ కాంగ్రేస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి తిరుపతి నాయక్, నియెజకవర్గ అధ్యక్షులు కిన్నేర హరికృష్ణ, మండల నాయకులు మల్‌రెడ్డి లక్ష్మమ్మ, బద్దేల శ్రీనివాస్, కొర్ర రవి, రామచంద్రం, గోపాల్ తదితరులు పాల్గోన్నారు.

## బాలికల జీవితాల్లో వెలుగులు నింపిన

# ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు

### ఎంజెబిజిఎల్ ప్రిన్సిపల్ సంధ్యారాణి

### హర్షం వ్యక్తం చేస్తున్న పాఠశాల సిబ్బంది విద్యార్థినిలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించే బాలికల జీవితాల్లో వెలుగులు నింపిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంధ్య రాణి మరియు స్టాఫ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మునుగోడు మండల కేంద్రంలోని బీసీ బాలికల గురుకుల విద్యాలయాన్ని జనవరి 2న ఎంఎల్ఏ ఆకస్మికంగా సందర్శించి పాఠశాల లో ప్రతి గదిని పరిశీలించగా బాలికలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్ళగా సమస్యలను గుర్తించి వెంటనే ఇచ్చిన హామీ ప్రకారంగా శుక్రవారం 12 ఎల్ఈడీ విద్యుత్ దీపాలు,25 ఫ్యాన్స్ ను పంపించియున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోని సొంత నిధులు ఖర్చు చేసి వాటిని అందజేయడంతో మా పాఠశాల విద్యార్థులు ఎంతో ఆనంధం వ్యక్తం చేస్తున్నారన్నారు. మా పాఠశాలపై ఎల్లప్పుడూ ఎమ్మెల్యే సహాయ సహకారాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఆశా జ్యోతి,అపూర్వ, నాగమణి, విజయ పాల్గొన్నారు.

## పచ్చల కట్ట సోమేశ్వరాలయం

# నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

*(మొదటిపేజీ తరువాయి)*

ఆలయ చైర్మన్‌గా కొల్లూరి రాజు సభ్యులుగా బచ్చు రాజేంద్రప్రసాద్ సోమ రవీందర్ రెడ్డి నరాల జంగయ్య యాదవ్ కాలియా స్వాతి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలియజేసి ఆలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని ఆలయ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించడం జరిగింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకమండలి చైర్మన్, సభ్యులను ఈ సందర్భంగా పలువురు సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కానుకుంట్ల రేఖా బాబురావు, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఆవేస్ చిస్టీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులు దర్గాయి హరిప్రసాద్, మంగ ప్రవీణ్, గుర్రాల శ్రీనివాస్, దేవరకొండ నరసింహ చారి, పిట్టల బాలరాజ్, మచ్చ నరసింహ, చల్లగురుగుల రఘుబాబు పడిగల ప్రదీప్ ఎండి మజార్ డాకూరి ప్రకాష్ గ్యాస్ చిన్న కాకునూరి మహేందర్, దర్గా ఈ దేవేందర్ పాల్గొన్నారు.

# ఆరోపణలు నిరూపిస్తే నేను రాజీనామాకు సిద్ధం

### నిరూపించ లేకపోతే

### రాజకీయ సన్యాసానికి నీవు సిద్ధమా!?

### మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డికి

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సవాల్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గంలోని కొలనుపాక గ్రామంలోని 40 ఎకరాల భూములకు సంబంధించి గత కొన్ని రోజులుగా వస్తున్న ఆరోపణలు విమర్శల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డి తనపై నేరుగా ఆరోపణలు చేయడంపై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘాటు స్పందించారు.తన అనుచరులకు 154 డాక్యుమెంట్లు చేయించారని, ఈ భూ వ్యవహారంలో తన పాత్ర ఉందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డి ఆరోపణ చేసిందని వాటిని నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని నిరూపించలేక పోతే ఆమె రాజకీయ సన్యాసానికి సిద్ధమా అని బీర్ల ఐలయ్య ఆమెకు సవాలు విసిరారు. తాను పది రోజులు సమయం ఇస్తున్నానని ఈ పది రోజుల్లోగా ఆమె తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని లేకపోతే ఆమె రాజకీయ సన్యాసానికి సిద్ధం కావాలని అన్నారు. ఒకవేళ ఆమె నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కానీ, ఆలేరు నియోజకవర్గంలో కానీ తన అనుచరులు కానీ, తనకు సంబంధించిన వారు కానీ, తన పేరును కానీ ఆ 154 డాక్యుమెంట్లలో ఏవి ఉన్న తాను చేసిన సవాలకు కట్టుబడి ఉన్నానని అన్నారు. గొంగిడి సునీత రెడ్డి ఏం మాట్లాడాలో తెలియక మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లుగా తనపై ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో గొంగిడి దంపతులు తమ సొంత సంపాదన మాత్రమే చూసుకున్నారని ప్రజలకు, ఆలేరు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో గత సంవత్సర కాలంగా తాము చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక తనపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. స్వయంగా విలేకరుల సమావేశంలో వాస్తవాలు వెల్లడించిన టిఆర్ఎస్ నాయకులకు ఏమీ అర్థం కావడం లేదని అన్నారు. గొంగిడి సునీత రెడ్డి 154 డాక్యుమెంట్లను కరెక్టుగా చదువుకోవాలని ఎలా పడితే అలా ఎవరో చెప్పిన మాటలు విని తమపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఇప్పటికైనా ధైర్యం ఉంటే ఆమె చేసిన ఆరోపణలపై కట్టుబడి ఉండి నిరూపించాలని అన్నారు. వారి భూధందాలతో విసిగిపోయిన ప్రజలు వారిని ఓడించి బుద్ధి చెప్పిన వారికి జ్ఞానోదయం కలవడం లేదని అన్నారు. ఇప్పటికైనా లేనిపోని నిరాహార ఆరోపణలు చేయకుండా వాస్తవాలు మాట్లాడాలన్నారు. ఇలాగే నిరాధార ఆరోపణలు విమర్శలు చేస్తే ప్రజలు సహించరని ఆయన అన్నారు. తాము నిరంతరం ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం, ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని అన్నారు. 40 ఎకరాల భూ వ్యవహారంలో తనకూ, తన అనుచరులకు ఎలాంటి పాత్ర లేదని తాము వాటి జోలికి పోలేదని స్పష్టం చేశారు. ఆ వ్యవహారంతో తమకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన సెటిల్ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే

*(మొదటిపేజీ తరువాయి)*

బస్సులను ప్రారంబించారు. నూతన బస్సులు ప్రారంభం అయినందున ప్రయాణీకులు విధ్యార్థులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిస్తీ, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, నరాల నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల పట్ల వివక్షత చూపకూడదు




మోత్కూర్, మేజర్ న్యూస్: ఆడపిల్లల పట్ల వివక్షత చూపకూడదని మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ చైతన్య పాఠశాల లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం బేటి సమాన్ కార్యక్రమంను నిర్వహించారు. శ్రీ చైతన్య యాజమాన్యం ప్రతినెల చదువులతో పాటు సమాజం పై అవగాహన కల్పించే కార్యక్రమాల్ని నిర్వహిస్తోందని అందులో భాగంగా నిర్వహించిన స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం భేటీ సమ్మన్ కార్యక్రమం సమాజంలో ఉన్న ఆడపిల్లల పట్ల వివక్ష, అణిచి వేత ధోరణి ఖండించాలని, ఆడపిల్లల ని అన్ని రంగాలలో సమానంగా లింగ వివక్ష లేకుండా చూడాలని, పిల్లల్లో ఒక అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో శ్రీ చైతన్య యాజమాన్యం రాష్ట్రంలో, దేశంలో ఉన్న అన్ని తమ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ జ్యోత్స్న, ప్రిన్సిపల్ సదానందం,పాఠశాల రాష్ట్ర చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందచేత



మోత్కూర్, మేజర్ న్యూస్: ఇటీవల వివిధ అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి సిఎంఆర్ఎఫ్ కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను శుక్రవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి అందజేశారు. లబ్ధిదారులు పాలోజు బ్రహ్మాచారికి 60,000 వేలు, మహమ్మద్ అలీ (బొర్రా అలీ మియా)కు 18,000 వేలు, మహమ్మద్ బౌరునిసా కు 60,000 వేలు, మొత్తం 1,38 1,38 3 చెక్కులను అందించారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసీ డైరెక్టర్ ఎం.డి.సమీర్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.డి.ఆయాజ్, కాంగ్రెస్ పట్టణ నాయకుడు కారుపోతుల వెంకన్న గౌడ్, కొణతం నరేందర్ రెడ్డి,గుండు శ్రీను,దేవరపల్లి రంగారెడ్డి, గడ్డం లక్ష్మయ్య,మెంట నగేష్,మోత్కూర్ సురేష్ చారి, ఆలకుంట్ల నర్సింహ, పాలోజు శేఖరాచారి,కన్నెబొయిన వెంకన్న, బొమ్మగాని ఉప్పలయ్య, గంధమల్ల ప్రవీణ్, వంగరి రాములు, పసునూరి రమేష్,బండ లింగయ్య, బీసు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రంలో శ్రీమంతం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని రామాపురం అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణిలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపివో వెంకటలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ అయిన తెలియగానే ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, మంచి పోషకాహారం కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత,ప్రతిరోజు తగిన విశ్రాంతి, శారీరక వ్యాయామం చేయాలని గర్భిణీలకు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, కౌన్సిలర్ సరిత, అంగన్‌వాడి టీచర్‌లు ప్రతీ, అన్నమ్మ,ఆశా కార్యకర్త విజయరాణి,స్కూల్ టీచర్లు మాధురి,శిరీష,గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.



# మతిభ్రమించి మాట్లాడడం సరికాదు ఆరోపణలు చేయడం సరికాదు



రాత్రిపల్లి, మేజర్‌న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రజా ధారణ పొందుతున్నాడని ఓర్వలేక అసత్యా ఆరోపణలు చేయడం సరి కాదని, మతిభ్రమించి మాట్లాడడం సరికాదు, ఆరోపణలు చేయడం సరికాదు మానుకోవాలని,మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీర్ల ఐలయ్య భూ అక్రమాలకు, అవినీతికి పాల్పడుతున్నారని అవినీతి నిరూపించకపోతే యాదగిరిగుట్ట స్వామి వారి పాదాల వద్ద ముక్కు నేలకు రాయడానికి సిద్ధమా అని మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీతకు సవాలు విసురుతున్నట్లు అన్నారు. అధికారం కోల్పోయి, మతిస్థిమితం సరిగా లేక అడ్డగోలుగా ఆరోపణలు చేయడం తగదని అన్నారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో బీర్ల ఐలయ్యకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. బీర్ల ఐలయ్య బినామీలు ఎవరో నిరూపించాలని అన్నారు. 150 డాక్యుమెంటులో తన అనుచరుల పేర్లు ఒకటి ఉన్న ఐలయ్యతో రాజీనామా చేపిస్తామన్నారు. నిరూపించకపోతే గొంగిడి సునీత రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని అన్నారు. అసత్య ఆరోపణలు చేస్తే రాబోవు కాలంలో ఆలేరు నియోజకవర్గంలో తిరగనియ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఎలగల రాజయ్య, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బోరెడ్డి హనుమంత రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సున్నాయిల రఘు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, మాజీ సర్పంచులు వెంకటేష్, వెంకటేశ్వర్లు, తుర్కపల్లి పట్టణ అధ్యక్షుడు బోరెడ్డి మహి పాల్ రెడ్డి, సుధాకర్‌నాయక్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మున్సిపల్ వలిగొండ రోడ్డు నందుగల శ్రీ బాలాజీ దేవాలయ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పాలకవర్గ సభ్యులను సన్మానించారు.అధ్యక్షులుగా నాగిల్ల రామచంద్రం, ఉపాధ్యక్షులుగా చింతల ప్రభాకర్ రెడ్డి,ఉదరి శ్యామ్ ఉష్కాగుల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా ఊదరి వెంకటేష్, కోశాధికారిగా కానుగు శేఖర్, ప్రచార కార్యదర్శిగా తూర్పునూరి నరసింహ,ఆరుట్ల లింగస్వామి, సాంస్కృతిక కార్యదర్శిగా ఎలక రాజు నాగరాజు,గట్టు పవన్, కార్యవర్గ సభ్యులుగా ఊదరి యాదయ్య, అనంతుల నరసింహ, శ్రీశైలం, చెవ్వగొని మహేష్, చామకూర రాజయ్య, బడుగు పద్మ,ఉయ్యాల పల్లవి లను ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ, మొగుదాల రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### ప్రతి మారుమూల పల్లెకు, తండాకు

# నాణ్యమైన రోడ్ల సౌకర్యం కల్పించడమే ధ్యేయం

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గం లోని ప్రతి మారుమూల పల్లెకు ప్రతి తండాకు అన్ని గ్రామాలకు నాణ్యమైన బీటీ రోడ్ల సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన గేయమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలంలోని దాతర్‌పల్లి, రాళ్ల జనగాం, మైలార్‌గూడెం, చిన్న కందుకూరు, చెల్లెరు, వంగపల్లి, మాసాయిపేట తదితర గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. మొదట యాదగిరిగుట్ట మండలం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండే అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు ఊపొందుకున్నాయని అన్నారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఒరిగిందేమీ లేదని విమర్శించారు. గత ప్రభుత్వం పూర్తిగా ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఎక్కడ కూడా అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం కళ్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ఇది గమనించే ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టి ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి అభివృద్ధిలో శరవిగంగా దూసుకుపోతుందని అన్నారు.ప్రజా పాలనలో ప్రతి ఒక్కరు సమస్యలు పరిష్కరిస్తూ పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. అభివృద్ధి పథకాలు సంక్షేమం ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ముందుకు సాగుతుందని అన్నారు. ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ సంవత్సర కాలంలో తాము అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా నియోజకవర్గంలోని 120 చెరువులను గోదావరి జలాలతో నింపిన ఘనత తమదేనని అన్నారు. గోదావరి జలాలతో రైతుల కాళ్లు కడుగుతామని తాము ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని అన్నారు. అదేవిధంగా గ్రామ గ్రామాన సిసి రోడ్లు, పక్కాగా ప్రభుత్వ భవనాలు, చెక్ డ్యాములు నిర్మించేందుకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ తదితర చెక్కులను అందజేస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు అండగా నిలుస్తున్నామని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలు సుఖంగా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇదేరకంగా తాము ఆలేరు నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ఆలేరు నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రభాగాలు నిలుపుతామని అన్నారు. ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా దాతర్ పల్లి నుండి జంగంపల్లి వెళ్లే మార్గంలో గండిపడిన కాలువను పరిశీలించారు. త్వరలోనే దానిని మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మాసాయిపేటలో పీర్ల కొట్టం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయన వెంట నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భాష తీరు మార్చుకో

### బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజపేట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యేను అవమానపరిచే విధంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితా రెడ్డి భాష తీరు మార్చుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకురావడంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులు నింపి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తున్న బీర్ల ఐలయ్యకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక చేస్తున్న ప్రచారమే తప్ప వాస్తవాలు లేవన్నారు. ఒక బీసీ బిడ్డ పైన నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

# గొంగిడి సునితా రెడ్డి ఖబర్దార్

### మా ఎమ్మెల్యే జోలికి వస్తే సహించబోం కాంగ్రెస్ నేతలు

### - మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్న గొంగిడి

### నమిల మహేందర్, బుడిగె పెంటయ్య గౌడ్



రాజపేట, మేజర్‌న్యూస్ : మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ బీర్ల ఐలయ్య ను భూదందల ఐలయ్య అనడాన్ని ఖండిస్తున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ అన్నారు.రాజపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అనైతికంగా తన ప్రక్కన భూమి దందా దొంగలను పెట్టుకొని మా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను రాజకీయంగా ఎదుర్కోలేక బురద జల్లాలని చూస్తున్నారు. ఎమ్మెల్యేకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వ లేక అక్కసుతో బీర్ల పేరు భూదందాల ఐలయ్యగా అభివర్ణించారని,కానీ ఆలేరు ప్రజలు బీర్ల ఐలయ్య కాదునీళ్ల ఐలయ్య అంటున్నారని వర్షాలు పడని ఆలేరు గడ్డపై నియోజకవర్గంలో చెరువులు కుంటలు చెక్ డ్యాములు కుంటలు నిండుగా నీళ్ళు నింపుతుంటే ప్రజల మనిషి నీళ్లు తెప్పించిన అపర భగీరథుడుగా ప్రజలు నామకరణం చేయగా ఓర్వలేక మాట్లాడుతున్నారని.బలహీనవర్గాల నాయకుడైన మా ఎమ్మెల్యేని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక ఇలాంటి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు.మాజీ ఎమ్మెల్యే సునీతకు మొన్న పదవి పదవిపోయి మతిభ్రమించి ఏ ఆధారం లేకుండ మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కు పిచ్చి ఉంటే యశోదకో, ఎర్రగడ్డకో వెళ్ళాలి కాని ప్రెస్ మీట్‌కి కాదన్నారు.పది రోజుల సమయం ఇస్తున్నాం,ఏ ఒక్క ఆధారం మా ఎమ్మెల్యే ప్రమేయం ఉందని నిరూపిస్తే మా ఎమ్మెల్యే రాజీనామాకు సిద్ధంఉన్నారని, లేకపోతే మీరు రాజకీయ సన్యాసం తీసుకుంటారని, మళ్ళీ పిచ్చి కూతలు కూస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ విఠల్ నాయక్, బాలరాజు, నాయకులు ఇంజ నరేష్, బల్ల శ్రీకాంత్,బొద్దుల నగేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం కృషి చేయాలి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : స్వామి వివేకనంద ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని ఏబీవీపీ నల్గొండ విభాగం సోషల్ మీడియా కన్వీనర్ నారీ మధు అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యాదాద్రిభువనగిరి జిల్లా పోచంపల్లి శాఖ అదవర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని యువత స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకోవాలి అని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ ఎఫ్ ఎస్ కో-కన్వీనర్ పాలకుర్ల సాయి కిరణ్, విజ్ఞాన్, అక్షిత్, తరుణ్,మణికంఠ,బబ్లు,జెర్మీ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆల య కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, అన్నారు. మాల్ వెంకటేశ్వరనగర్ కొండ పైన ఉన్న వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వదిం చారు. ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, డైరెక్టర్లు, వివిధ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, వివిధ గ్రామా ల భక్తులు, పూజారులు పాండ్యన్, ముక్కి రాల శ్రీకాంత్ శర్మ, క్రొవిడి సత్య సాయి బాబా శాస్త్రి తదితరులు ఉన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం తమ పూర్వజన్మ సుకృతం అని పలువురు భక్తులు అన్నారు. వెంకటే శ్వర స్వామి దర్శనం తర్వాత ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం, కోనేరు పక్కన శివాలయం, గణపతిని భక్తులు దర్శించుకున్నారు. అదేవిధంగా గోడకొండ్ల గ్రామంలో వేణుగోపాల్ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ వాళ్ళు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. వింజమూరు గ్రామంలో శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శనం చేసుకున్నారు. అంగిరేకుల గోపాల్, శ్రీనివాసరావు, పూజారులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



**చౌటుప్పల్ :** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తంగడపల్లి నందు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా సంవత్స రాల తర్వాత వైకుంఠ ఏకాదశి శుక్రవారం రావడం ప్రీతికరమని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మారేపల్లి రామానుజాచార్యులు,మారేపల్లి గోదాదేవి, చినుకని యువరాజు తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ



స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం వైకుంఠ (ముక్కోటి)ఏకాదశి ఉత్సవాలను దేవాలయ చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయ చైర్మన్ అంకం వినోద్, ధర్మకర్తలు మోటె మహేష్, చేరాల సుధీర్ కుమార్ ,వేశాల మురళి,కూరపాటి బాబు, సకినాల నాగయ్య, గుణిగంటి సుభాష్ గౌడ్, పెద్దల ముత్యాలు, సైదుగాని రాములు,బత్తుల బాలాజీ, పొనమోని కావ్య ధనుంజయ, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు ,కుసుమ వెంకటేశం ,గోశిక శివకుమార్ ,జినుకల కుమార్,మూషం శ్రీను, చెరుకు శ్రీకాంత్ గౌడ్ ,బోడ సత్యనారాయణ, శ్రీకాంత్, కోట మహేందర్ రెడ్డి, చేరాల మహేందర్ ,జినుకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





**గుర్రంపోడు :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో మంచికంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం నాడు ముఖ్య అతిథిగా హాజరైన బి,ఆర్,ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి తో కలిసి మాజీ ఎంపీపీ మంచి కంటి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాశం గోపాల్ రెడ్డి భక్తుల కోరిక మేరకు విశ్రాంతి భవనానికి తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు, అనంతరం గ్రామస్తులు ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నిమ్మగడ్డ సత్యనారాయణ శర్మ, విడియాల బిక్షమయ్య, రంగరాజు వెంకటేశ్వర్లు, అచ్చాలు, ప్రతాప్ రెడ్డి, బొడ్డుపల్లి శ్రీరాములు, పాల్వాయి గిరి, ప్రభాకర్, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

## – కొమరం భీమ్ శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : వివేకానందుడు చిన్నతనం నుంచే ఆధ్యాత్మికత వైపు నడిచి యువతను సన్మార్గం వైపు నడవాలని సూచించారని భారత్ వికాస్ పరిషత్ కొమరం భీమ్ శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు పేర్కొన్నారు.చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని భారత్ వికాస్ పరిషత్ కొమురం భీమ్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ స్వామి వివేకానంద జయంతి 162వ ఉత్సవాలను పురస్కరించుకొని సెయింట్ జావీర్స్ స్కూల్ విద్యార్థులచే ర్యాలీ శుక్రవారం నిర్వహించారు.విద్యార్థులు స్వామి వివేకానంద ప్రత్యేక వేశాధారణలతో ఆకట్టుకున్నారు.అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వామి వివేకానంద చిన్నతనం నుండే ఆధ్యాత్మికత, ధైర్యం, సంకల్పంతో ఉన్నారని తెలిపారు. విద్యార్థులు కూడా స్వామి వివేకానంద పై ఉపన్యాసలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు చీకురి వెంకటేష్ గౌడ్, ఆనంద్, సరిత, పల్లవి, సంధ్య, అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ జి.రాగిణి శుక్రవారం తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7,8,9,10 వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు మీ సేవ కేంద్రాలు లేదా ఆన్లైన్ సెంటర్లలో ఫిబ్రవరి 28 వరకుధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్లూస్, పీహెచ్సీ విద్యార్థులు రూ.125.జనరల్ విద్యార్థులు రూ.200 ఆన్లైన్లో చెల్లించి ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎప్రిల్ 13న పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో

# శీతాకాల ప్రత్యేక శిబిరం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో “శీతాకాల ప్రత్యేక శిబిరం” కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ముక్తాపూర్ మరియు చింతబావిలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ హరిప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మ గాంధీ యూనివర్సిటీ, నల్గొండ ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల, ఎన్ఎస్ఎస్ స్టేట్ ఆఫీసర్ నరసింహ గౌడ్ హాజరై ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఎన్ఎస్ఎస్ ఉద్దేశము, ఉపయోగాలు, వాలంటీర్స్ శిక్షణ శిబిరంలో చేయవలసిన పనుల గురించి విద్యార్థులకు తగు సూచనలు చేశారు.వాలంటీర్లు శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసి కళాశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మంజుల వేణుగోపాల్ రెడ్డి, కొంగరి కృష్ణ, మాజీ సర్పంచులు దారెడ్డి మల్లారెడ్డి, మునుకుంట్ల బాలచందర్ గౌడ్ ,వార్డ్ మెంబర్ ఇటమోని నరేందర్, సోషల్ ఆర్గనైజర్ మాజీ యాక్టివిస్ట్ కొండమడుగు రాజు, ఇడమోని అంజయ్య, స్థానిక స్కూల్ ప్రధానోపాధ్యాయులు పంతులు మధుబాబు, కుక్కలి మహేష్ కళాశాల అధ్యాపక బృందం, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు దుర్గం సాయి వర్ధన్, వి.జ్యోతి , సంతోష్ కుమార్ ,శివ శంకర్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాల రూపకల్పన

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో జనవరి 31న శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం 48వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో స్వామివారికి కళ్యాణం లో ధరింపజేసే పట్టు వస్త్రాలను శుక్రవారం పద్మశాలి మహాజన సంఘం మహాజన సంఘ భవనంలో భోగ వంశస్తుల వారి ఆధ్వర్యంలో రూపకల్పన కార్యక్రమాలు నిర్వహించారు .ఈ సందర్భంగా మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు హాజరై కొబ్బరికాయ కొట్టి మగ్గంపై పట్టు వస్త్రాల తయారీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ,పద్మశాలి మహాజన సంఘ ఉపాధ్యక్షులు భోగ నరసింహ, అంకం మురళి, జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ భోగ విజయ్, భోగ రమేష్, భోగ రాజు, చేనేత కార్మికుడు మేకల రామకృష్ణ ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ గుర్రంపోడ్ మండల అధ్యక్షుడిగా దండు రవికుమార్

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : టీజీ ఎంఆర్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాల మేరకు శుక్రవారం గుర్రంపోడు మండల అధ్యక్షుడిగా మైలాపురం గ్రామానికి చెందిన దండు రవికుమార్‌ని నియమించడం జరిగింది. ఈ యొక్క నియామక పత్రాన్ని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా నిమగమైన దండు రవికుమార్ మాట్లాడుతూ. తెలంగాణ ఎమ్మార్పీఎస్ సంఘంలో మేడి పాపన్న నాయకత్వంలో పనిచేయుటకు మండల అధ్యక్షుడిగా నన్ను నియమించినందుకు నియమకానికి సహకరించిన జిల్లా నాయకత్వానికి నియోజకవర్గ నాయకత్వానికి నా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు. జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య. దేవరకొండ ఇన్చార్. సహదేవులు. దేవరకొండ కన్వీనర్ ఎర్ర యాదగిరి. జిల్లా నాయకులు ఏసాయ్య. ఎర్ర జగన్. గద్దం శ్రీరాములు. మండల నాయకులు ఎంఆర్పిఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి

## మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహాజనసభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతుల మేలు కోసం తాము నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. వంగపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు అందిస్తున్నామని అన్నారు. రైతుల అభ్యున్నతి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. రైతులకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించి ఆదుకుంటున్నామని అన్నారు. వ్యవసాయం చేసే రైతన్ననే దేశ అభివృద్ధికి ముఖ్యమని, దేశానికి తిండి పెట్టే రైతన్న సంక్షేమమే ధ్యేయమని అన్నారు. తాము ఎన్నో ఏళ్లుగా రైతుల అభివృద్ధి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం ముందుండి కృషి చేశామని అన్నారు. ప్రధానంగా వంగపెల్లి సిఎస్ పరిధిలో ఉన్నటువంటి రైతులందరికీ అన్ని విధాలుగా అండగా ఉంటూ వస్తున్నామని అన్నారు. రైతులకు సకాలంలో పంట రుణాలు ఇవ్వడంతో పాటు ఇతరత్రా సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. తమకు అండగా రైతులు కూడా ఎల్లప్పుడూ నిలుస్తున్నారని అన్నారు. రైతుల అండదండలతో తాము ప్రగతి పథంలో వంగపెల్లి పిఎసిఎస్ ను నడిపిస్తున్నామని అన్నారు. పరిధిలోకి వచ్చే గ్రామాల రైతులందరికీ అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు విత్తనాలు పెట్టుబడులు అందిస్తూ తాము అన్ని పిఎసిఎస్ ల కంటే ముందున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులను, పిఎసిఎస్ డైరెక్టర్లను శాలువాలు పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని కూడా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వంగపల్లి పిఏసిఎస్ పరిధిలో రైతుల సంక్షేమం కోసం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రైతులకు అందిస్తున్న పెట్టుబడి రుణాలు, ఎరువులు విత్తనాలు పంపిణీకి సంబంధించిన వివరాలను మహాజనసభలో సమర్పించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ వీరస్వామి, దూసరి ఆంజనేయులు, పిఏసిఎస్ డైరెక్టర్లు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి వేడుకలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో సంక్రాంతి పండుగ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ మొత్తం రంగులవల్లతో తీర్చిదిద్దారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులను హరిదాసులు,గంగురెద్దుల వాళ్ల వేషధారణ లో గోదాదేవి వెంకటేశ్వర స్వామి వేషధారణలో ఆకట్టుకున్నారు.పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి భోగిమంటలు వెలిగించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ సంక్రాంతి విశిష్టత,వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యతను తెలిపారు. అనంతరం విద్యార్థులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

**చండూర్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మరియానికేతన్




పాఠశాలలో చిన్నారులతో సంక్రాంతి పండుగ సంబరాలను సాంప్రదాయంలో భాగంగా చిన్నారులతో హరిదాసు వేషాధారణ, గంగిరెద్దులతో ఆటలు, భోగి మంటలతో సాంప్రదాయాలకు చిహ్నంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెఫరెంట్ సిస్టర్స్ బాలశౌరి ముత్తు, కల్పన సిస్టర్ జెసింత సిస్టర్ హసీనా, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చండూర్ :** మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో



గురువారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాల్లు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగు రంగులతో, ఆటపాటలతో, విద్యార్థుల హరిదాసు వేషాధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటి ముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి, భోగిమంటలు వెలిగించి ఆ మంటల్లో పిడికలు వేసి, ఆ పిడికల భస్మాని నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చేదు జ్ఞాపకాలను, పాత వస్త్రాలను భోగిమంటల్లో వేయాలని అన్నారు. అదేవిధంగా రేగు పండ్లను నీళ్లల్లో వేసి, ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని, అందరికి శుభం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు, ఆటపాటల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య, సెక్రెడ్ హార్ట్ హై



స్కూల్ తదితర పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించుకున్నారు. సాయి చైతన్య పాఠశాలలో చిన్నారులకు సాంప్రదాయ బద్ధంగా భోగి పండ్లను పోశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పల్లె ప్రాంతా లలోని ఇండ్లలో పాత రోజుల్లో మాదిరిగా వడ్లు దంచడం, చేరగడం, పిండి విసరడం, పిండి వంటలు చేయడం, కొత్త బెల్లం, కొత్త నువ్వులు, కొత్తగా వచ్చిన వేరుశనగ పలుకులు పోసి పాలతో తీపి వంటకాలు చేయడం జరిగింది. చిన్నారి బాలికలు సుమారు 78 మంది రంగురంగుల రంగవల్లులను దిద్ది హరివిల్లును తలపించే మాదిరిగా పుడమి తల్లిని అలంకరించారు. హరిదాసులు, గంగిరెద్దులు వారి విన్యాసాలు అందరిని ఆకర్షించాయి. సంక్రాంతి పండుగకి అత్తారింటికి వచ్చే కొత్త అల్లుళ్ల సందడి, కోళ్ల పందాల కోసం కాళ్లు దువ్వుతున్న పందెం రాయుల తీరు పలువురుని ఆకట్టుకున్నాయి. చిన్నారులు నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. మధ్య మధ్యలో గోదారోళ్ళ వెటకారపు మాటల సన్నివేశం, చెరుకు రైతుల పనితీరు ఈ కార్యక్రమంలో చూపించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ బి.రవీందర్ రెడ్డి తెలిపారు. కంప్యూటర్ యుగంలో కాలక్రమేనా పండుగల ప్రాముఖ్యత మర్చిపోతున్నారని, పండుగ అంటే కేవలం సంబరమే కాదని అది మన మన మనసులో, చేసే పనిలో నూతన ఉత్సాహాన్ని నింపుకోవడమే అని, బంధు, మిత్రులతో అనుబంధాలను పెంచుకోవడం అని ప్రిన్సిపాల్ వివరించారు. పలు పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కవిత, ఉపాధ్యాయులు కె.రవీందర్ రెడ్డి, సైదులు, వసీమా, సంపూర్ణ, సాగరిక, పాషా, నవీన్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అంజయ్య పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** విద్యార్థులు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలకు వారధిగా





మారాలని విజ్ఞాన్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుబ్బారావు అన్నారు. భూదాన్‌పోచంపల్లి మండల పరిధి లోని దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్ హిల్స్‌లోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ (హైదరాబాద్)లో స్టూడెంట్ అఫైర్స్ ఆధ్యర్యంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంతో పోటీ పడుతూనే మనదేశ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించ డానికి వారధిగా నిలవాలని పిలుపునిచ్చారు. మన పండుగల్లోని విశిష్టతను, శాస్త్రీ యతను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయా లపై గౌరవం పెంచాలనే ఉద్దేశంతో వర్సిటీలో అన్ని పండుగలు, ఇతర ప్రాముఖ్య కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి అంటేనే రైతుల పండుగని వివరించారు. సంక్రాంతి పర్వదినాల్లో పల్లెటూళ్లు ఎంతో అందంగా, ఆహ్లాదంగా ఉంటాయన్నారు. రకరకాల జానపద వినోద కళాకారులు, పగటివేషధా రులు ఈ పండుగ సమయంలో పల్లెల్లో వినోదాన్ని పంచుతారని పేర్కొన్నారు. ఎడ్ల పందేలు, కోడి పందేలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు.. ఇలా సంక్రాంతి అంటేనే సరదాల పండుగ అని చెప్పారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో సంక్రాంతి సంబరాలతో విశ్వవిద్యాలయ ప్రాంగణం కొత్త కళను సంతరించుకుంది. విద్యా ర్థులు పూజలు నిర్వహించి, పొంగళ్లు పొంగించారు. చెరుకుగడలతో తోరణాలు అల్లారు. రంగురంగుల ముగ్గులు వేశారు. భోగి మంటలు వేశారు. సంక్రాంతి విశిష్టతను తెలిపేలా కార్యక్రమాలు నిర్వహించారు. పిండి వంటలు, సాంప్రదాయ వంటలు వండారు. రంగవల్లులు ఆకర్షించాయి. గాలిపటాలు, బెలూన్లు ఎగుర వేశారు. అనంతరం గాలిపటాల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. ఆహ్లాద వాతవరణంలో వేడుకలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

**చండూరు :** సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక సన్ షైన్ పాఠశాలలో



విద్యార్థినిలు పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులతో రంగవల్లులను చూడ ముచ్చటగా కన్నుల పండుగగా తీర్చిదిద్దారు. అదేవిధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది రైతులకు పెద్ద పండుగ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి వచ్చే సమయం కాబట్టి రైతులకు సంతోషాన్నిస్తుంది అని, హరిదాసులు, గంగిరెద్దులు, గొబ్బెమ్మలు మొదలగు వాటితో సంక్రాంతి పండుగ కళకళలాడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రవికాంత్, వినయ్, నాగమణి, లతీఫ్ పాషా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి



టాలెంట్ స్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు రంగవల్లులతో, గాలిపటాలతో సాంప్రదాయ దుస్తులలో ఆటలతో పల్లెటూరి పండుగను కనులకు కట్టినట్టుగా, గొబ్బెమ్మలతో, హరిదాసుల వేషధారణలో, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. తరగతుల వారిగా నిర్వాహించిన ముగ్గుల పోటాలలో గెలుపొందిన విజేతలకు స్కూల్ కరస్పాండెంట్ వంగూరి పాండు, ప్రిన్సిపాల్ విశ్వనాథం చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో భోగి మంటలను వేశారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ పాంగూరి స్వాతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో





ముందస్తు భోగి, సంక్రాంతి కనుమ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రత్యేక వేషధారణలో అకట్టుకున్నారు. ఈ సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ మనం జరుపుకునే ప్రతి పండుగ ప్రకృతితో మమేకమై ఉంటుందని తెలిపారు. సంక్రాంతి పండుగ సంక్రమనగా మార్పు ప్రకృతిలో జరుగుతుందని తెలిపారు. చలికాలంలో శరీర ఉష్ణోగ్రత భోగి మంటలు, ఆటపాటలు నువ్వుల బెల్లం ఆరగించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, గాంధీ గ్లోబల్ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, చైర్మన్ కేవిబి కృష్ణారావు, అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి



బీబీనగర్, మేజర్‌న్యూస్ : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాలు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులతో కిక్కిరిశాయి. భక్తులు ఉత్తర ద్వారం నుంచి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మండలంలోని రహీంఖాన్ గూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ జెడ్పిటీసీ గోళి ప్రణీతాపింగల్ రెడ్డి,బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్‌లు స్వామి వారికి పూలు,పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య,మాజీ సర్పంచ్ మంచాల రవికుమార్,ఆలయ కమిటి చైర్మన్ పంజాల విజయ్‌కుమార్ గౌడ్,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్,కొలను దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,పింగల్ అన్న సేవాదల్ ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహ రెడ్డి,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,అల్వా కాటం గౌడ్, శ్రీశైలం గౌడ్,పంజాల బాల్‌రాజు గౌడ్,మొరిగాడి బాల్‌రాజ్ గౌడ్ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు



పట్టణంలోని పలు దేవాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో భాగంగా పట్టణంలోని రామాలయంలో ప్రాతఃకాలంలో భక్తుల గోత్ర నామాలతో విష్ణుసహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేశారు. మహిళలు తిరుప్పావైని శ్రావ్యంగా గానం చేశారు. పెద్ద గరుడ వాహనంపై సీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వామివారిని అధిష్టింప చేసి ఉత్తర ద్వారం దగ్గరకు చేర్చారు. ఉత్తర ద్వారాన్ని మామిడి, పూలమాలలతో అలంకరించి పట్టు వస్త్రాలతో తెర ఏర్పాటు చేశారు. స్వామివారి వాహనాన్ని భక్తులే బోయలుగా ఉత్తర ద్వారం దగ్గరికి చేశారు. మహిళలు మంగళ హారతులతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. మేళతాళాల మధ్య స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా దేవాలయంలోని ఏర్పాట్లను ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు గుండా రమేష్, నందయ్య, బెల్లంకొండ సైదులుగౌడ్, వెన్న పద్మ, వంకాయల పద్మ, పిచ్చమ్మ, అర్చకులు నరసింహాచార్యులు, భాస్కరాచార్యులు, మురళీకృష్ణ మాచార్యులు, జగన్నాథచార్యులు, వెంకటనరసింహాచార్యులు పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** మండల కేంద్రంలోని శివాలయంలో గల శ్రీలక్ష్మీ నరసింహాస్వామి పీఠం



వద్ద ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకుని ఉత్తర ద్వారం గుండా శ్రీలక్ష్మీనరసింహా స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మండాది వెంకయ్య, ముత్యాల గురుస్వామి,బాలకృష్ణ,నవీన్,రాము, కృష్ణారెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా  మండ లంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.శుక్రవారం తెల్లవారు జాము నుండే  వణికించే చలిని సైతం లెక్క చేయకుండా భక్తులు తలస్నానాలు చేసి ఆలయాలకు చేరుకున్నారు. మండలంలోని దిర్శించర్ల గ్రామంలోని పురాతన శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తరద్వార దర్శనం గావించిన భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు



అన్నంభోట్ల ఫణికుమార్శర్మ,అర్చకులు ప్రణయ్ కుమారశర్మ, శ్రీనివాసాచార్యులు, పురుషోత్తమా చార్యులు,ఆలయ కమిటీ చైర్మన్ చెన్నబోయిన నవీన్,తాళ్లూరి లక్ష్మీనారాయణ,సభ్యులు నాగయ్య, సతీష్ కుమార్,దేవరశెట్టి నాగేశ్వరరావు,యోగా నందం,గెల్లి లక్ష్మీనరసింహా రావు,జూలూరు అశోక్, తాళ్లూరి శ్రీనివాస్,మహిళా భక్తులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని కనుముకుల



గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ఆలయ నిర్వాహకులు కోట మల్లారెడ్డి పుష్పలత ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల మండలంలోని దేవలమ్మ నాగారంలోని శ్రీ ఆది





మహావిష్ణువు దేవాలయంలో 9వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారి ఉత్తర ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేశారు. తొమ్మిదవ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి తీరు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీ ఆది మహావిష్ణువు దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం కుటుంబ సమేతంగా చేసుకొని స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో  పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారిని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి దేవస్థాన కమిటీ, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల మండలంలోని దేవలమ్మ నాగారం నందుగల స్వయంభు శ్రీ దశావతార సహిత శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆది మహావిష్ణు దేవస్థాన కమిటీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. 9వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ అధ్యక్షులు వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో ఏకైక విష్ణు దేవాలయం ఆది మహావిష్ణు దేవాలయం అని తెలిపారు. భక్తులకుసకల సదుపాయాలు ఏర్పాటు చేశామని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విచ్చేసిన రష్కేర్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు బొమ్మ బిక్షం, ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్, కోశాధికారి కోయిగూర బాబు, కమిటీ సభ్యులు పడమటి శివారెడ్డి, మాచర్ల రవి, పల్లముల నరేష్, బొమ్మ రాములు,బొమ్మ మహేష్, పెంబల యాదయ్య, సిలువేరు సత్తయ్య, ఎస్.కె హజారత్, వర్కాల దానయ్య, మల్లయ్య, జమ్మల రాములు,పులిగిల్ల రాములు, పిన్నింటి మహిపాల్ రెడ్డి,కుంటి గణేష్, వడ్డేపల్లి స్వామి, వడ్డేపల్లి పరమేష్, జూపల్లి గణేష్,బొడిగె మల్లేష్, కొండ జంగయ్య, డాకోజి రమేష్, చీమర్ల లింగస్వామి, దేవరపల్లి వెంకటేష్, పిన్నింటి నవీన్ రెడ్డి,రామకృష్ణ పాల్గొన్నారు.

# సుశి ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసిన పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్

**చౌటుప్పల్, మేజర్‌న్యూస్ :** చౌటుప్పల మండలంలోని దేవలమ్మ నాగారంలో శ్రీ ఆది మహావిష్ణువు దేవాలయ 9వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనయుడు సుశి ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి తరణ్య దంపతులను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు.

# అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడండి

## – సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్

భువనగిరి మేజర్ న్యూస్ : భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర జాతీయ రహదారి దాటడానికి తక్షణం అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అండర్ పాస్ నిర్మాణం కోసం ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీవో భవన్ భువనగిరిలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు పాలకులు రోడ్లు వేస్తున్నప్పుడే ఆ రోడ్లను దాటడానికి అండర్ పాస్ నిర్మాణాలు చేపట్టకపోవడం వల్లనే వందలాదిమంది ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆవేదన వెలుబుచ్చా. జాతీయ, రాష్ట్రస్థాయి రోడ్ల నిర్మాణం చేపడుతున్నప్పుడు ఆ రోడ్లు దాటి ఇతర గ్రామాలకు ప్రయాణాన్ని ఎట్ల కొనసాగిస్తారని ఒక అంచనాకు ఆనాడే రావలసి ఉండెనని కానీ అది ఏమి పట్టించుకోక రోడ్లు నిర్మాణం చేయడం వల్లనే ఈరోజు 40 గ్రామాల ప్రజలు నానా నరకయాతనపడుతు రోడ్డు దాటుతూ  తమ ప్రాణాలు కోల్పోతున్నారని, గాయపడి వికలాంగులుగా మారుతున్నారని దీనితో ఆయా కుటుంబాలు అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యత తీసుకొని భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర వెంటనే అండర్ పాస్  నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేసినారు. జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ అనేకమంది రైతులు, కూలీలు, విద్యార్థులు, కార్మికులు, ప్రయాణికులు ప్రభుత్వ ఐటిఐ దగ్గర ఉన్న జాతీయ రహదారిని దాటుతూ ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసినారు. ప్రభుత్వము ప్రజల యొక్క ప్రాణాలు కాపాడే కాడ తగిన బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల అవసరాల కోసం రోడ్ల నిర్మాణము చేపట్టడం ఎంత ముఖ్యమో ఆ రోడ్లు దాటడానికి కూడా అండర్ పాస్ నిర్మాణాలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని సూచించారు. ఈనెల 20న పార్టీలకతీతంగా అండర్పాస్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని పెద్ద ఎత్తున ధర్నాలో మా పార్టీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేస్తామని నిర్మాణం చేపట్టే వరకు సిపిఎం, ఇతర పక్షాలు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ముందుంటామని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, బి.ఎస్.పి రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, బిఆర్ఎస్ మండల, పట్టణ కార్యదర్శులు జనగాం పాండు, కిరణ్ , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, సిపిఎం భువనగిరి మండల, పట్టణ కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య, మాయ కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బాయిగాని వెంకటేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిపిఎం నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, కొలుపుల వివేకానందు, కాంగ్రెస్ పార్టీ భువనగిరి మాజీ మండల అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, వనం రాజు, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, అండర్ పాస్ నిర్మాణం సాధన కమిటీ కో - కన్వీనర్ మందడి సిద్ధారెడ్డి, సిల్వేరు మధు ఆయా గ్రామాలకు సంబంధించిన మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు బోనగిరి రాములు, ఎస్.అశోక్, సిహెచ్. వెంకటమ్మ, ఆర్. భాగ్యలక్ష్మి, బి. కొండల్ రెడ్డి, శివకుమార్, కే. వెంకరెడ్డి, సిహెచ్. సత్యనారాయణ, బి. రాములు, సైదుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**తుర్కపల్లి :** అనంతిక కాలంలోనే అంచులంచలుగా ప్రజల ఆదరణలు పొందుతూ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి, ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకత గుర్తింపు తెచ్చుకోని కృషి చేస్తున్న నేటి దినపత్రిక సూర్య 2025 నూతన క్యాలెండర్ ను తుర్కపల్లి తాసిల్దార్ గుగులోతు దేశ్యా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ అద్భుతంగా ఉందని బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ 18 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని అన్నారు. అంతేకాకుండా పత్రికా రంగంలో నూతన వరవడిని సృష్టించి ప్రజలకు మేలు చేయాలన్నారు. నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి జిల్లా ప్రత్యేక ప్రతినిధి చిన్న బత్తిని మత్యాస్ తో పాటు జిల్లా జర్నలిస్టులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కల్పన, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








**డిండి :** సూర్య పత్రిక ప్రారంబం నాటి నుండే ప్రజల్లో ఓ ప్రత్యేక స్తానం సాంపాదించిందని అది నేటికి నిలబెట్టుకోవడం గోప్ప విషయమని, ప్రజా సమస్యలు వెలికి తియ్యడంలో ముందు వరుసలో వుంటుందని యస్.ఐ. రాజు, తహసీల్దార్ అంబటి అంజనేయులు అన్నారు. వారు శుక్రవారం తమ తమ కార్యాలయంల్లో సూర్య నూతన సం॥ర క్యాలెండర్ ను విష్కరణచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికి తీయడమే పనిగా పెట్టుకొవాలని , ఆ సమస్యల పరిస్కారం జర్గుతుందా..? లేదా...? అని పరిశీలన చేయాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకు మద్య జర్నలిస్టులు వారిదిగా పని చేయాలని ప్రజలు కోరుకుంటారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృసిచేస్తున్న పత్రికగా సూర్య పత్రికకు ప్రజల్లో బలమైన పేరుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ రాగ్యనాయక్, ఆర్.ఐ. నర్సింహ్మా, పి.యస్.ఐ . ఎమ్.మౌనిక, పి.సి లు టి. సైదమ్మ, వి. పద్మ ప్రియ, ఇ.అనూష, యస్ నికితా రెడ్డి, వెంకట్ ,సిబ్బంది లోకేష్, రాజు తదితరులు పాల్గోన్నారు.



**మర్రిగూడ :** సమ సమాజ స్థాపన కోసం పత్రిక రంగం చాలా కీలకమైందని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న ఎల్ఎంజి కన్వెన్షన్ హాల్లో సూర్య దినపత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్ డైరీని తాసిల్దార్ శ్రీనివాసులుతో కలిసి వారు ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ ప్రశ్నించే కొన్ని పత్రికల్లో సూర్యదిన పత్రిక ఒకటి అని వారు అన్నారు. సమాజంలో పత్రికారంగం నాలుగో స్తంభంలా కీర్తించబడుతుందని వారు అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 19 పత్రికా స్వేచ్ఛ సమాజాన్ని మార్చడం కోసం ఎల్లప్పుడూ ముందుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ మునగాల కృష్ణారెడ్డి, సీనియర్ పాత్రికేయులు మహేశ్వరం సతీష్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాసా నీలిమ చంద్రశేఖర్, యరగండ్లపల్లి మాజీ సర్పంచ్ మాడం శాంతమ్మ వెంకటయ్య, అమరవీరుల ఆశయాల సాధన సమితి నల్గొండ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు కొలుకులపల్లి యాదయ్య, నామాపురం మాజీ ఎంపీటీసీ వూరిపక్క సరితఉనాగేశ్, కొండూరు మాజీ సర్పంచ్ కుంభం మాధవరెడ్డి, కాంగ్రెస్ మహిళా యువ నాయకురాలు మెందు దీపిక ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకులు వనమాల మహేష్, సూర్య రిపోర్టర్ గొట్టిముక్కుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** ప్రజాస్వామ్యంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజాసమ స్యలు ముందుకు తీసుకువస్తాయని లౌక్య శ్రీ హాస్పిటల్ డాక్టర్ లౌక్య రాజేష్ అన్నారు. శుక్రవారం గోడకొండ్ల గ్రామంలోని లౌక్య శ్రీ హాస్పిటల్‌లో 2025 సూర్య నూతన సంవత్సరం క్యాలెండ ర్ను ఆవిష్కరించారు. డాక్టర్. లౌక్య, డాక్టర్ రాజేష్, తేరేటిపల్లి వెంకటయ్య, హాస్పిటల్స్ సిబ్బంది ఉన్నారు.




### బ్యూటీషియన్ కోర్సును

## నిరుద్యోగ యువతులు సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ మరియు పట్టణ నిరుద్యోగ యువతులకు బ్యూటీషియన్ కోర్సు కు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ .కిషోర్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కోర్సు వివరాలు బ్యూటీషియన్ కోర్సుకు గాను రెండు నెలల కాలపరిమితి,పదవ తరగతి పాస్ అయి ఉండాలని, అడ్వాన్స్ బ్యూటీషియన్ కోర్సు కు గాను మూడు నెలల కాల పరిమితి, విద్యార్హత పదవ తరగతి పాస్ మరియు బేసిక్ బ్యూటీషియన్ అయ్యుండాలని ,అర్హత గల 18 నుండి 35 వయసు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సెట్ ,2 పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డులతో జనవరి 20న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని వారు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్: 9133908000, 9133908111, 9133908222, 9948466111లను సంప్రదించాలని తెలిపారు.




# అభివృద్ధికి కేరాఫ్‌గా కోదాడ

### ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి

### పలు మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

కోదాడ, మేజర్‌న్యూస్ : అభివృద్ధికి కేరాఫ్‌గా కోదాడ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ అనంతగిరి మండలాల్లోని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతగిరి మండలం, వాయిలసింగారంలో 32 లక్షలతో గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం అమీనాబాద్‌లో 12 లక్షలతో అంగన్వాడి భవనానికి అనంతగిరిలో 12 లక్షలతో అంగన్వాడి భవనం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అనంతగిరి మండల కేంద్రంలోని క్రషర్ వద్ద కోటి 55 లక్షల 50 వేలతో కిష్టాపురం వరకు వయా మొగలాయికోట రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా బొజ్జగూడెం తండాలో 12 లక్షలతో అంగన్వాడి భవనం శంకుస్థాపన, ఖానాపురంలో 1.42 కోట్లతో ఖానాపురం నుండి వయా వెంకట్రాంపురం మీదుగా గోల్ తండా వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం కోదాడలోని ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్గుల పోటీలు, బాలాజీనగర్ లోని వైకుంఠ ధామం లో నిర్మించిన కోల్డ్ ఛాంబర్ రూమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పీసీసీ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ముస్కు శ్రీనివాసరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి ఆయా మండ లాల, గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతి నిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



